

ఒంగోలులో ఎంపీ మాగుంటకు జన్మదినం సందర్భంగా కేక్ తినిపిస్తున్న బాలినేని ప్రణీత్ రెడ్డి



ఎంపీ మాగుంటకు శుభాకాంక్షలు తెలుపుతున్న శిద్దా సుధీర్

క్రీడల్లో పల్లామల్లి విద్యార్థుల సత్తా

చీమకుర్తి: స్కూలు గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన పలు క్రీడాపోటీల్లో పల్లామల్లి జిల్లాపరిషత్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు ప్రతిభను చాటినట్లు హెచ్ఎం రాంబాబు, పీడీ స్వాతికిరణ్ ఆదివారం తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ఒంగోలు పీవీఆర్ హైస్కూలులో జరిగే సాఫ్ట్‌బాల్ పోటీలకు, నెట్‌బాల్, త్రోబాల్ పోటీలకు తమ పాఠశాల నుంచి క్రీడాకారులు ఎంపికైనట్లు తెలిపారు. వారితో పాటు ఖోఖో స్టేట్‌మీట్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులను ఉపాధ్యాయులు అభినందించారు.

చీమకుర్తిలో మాగుంట జన్మదిన వేడుకలు

చీమకుర్తి: ఎంపీపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి జన్మదిన వేడుకలను స్థానిక జెడ్పీటీసీ సభ్యులు వేమా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆదివారం చీమకుర్తిలోని ఎంఎస్ఆర్ జూనియర్ కాలేజీలో నిర్వహించారు. కేకును కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. కౌన్సిలర్లు పాటిబండ్ల గంగయ్య, గోపురపు చంద్ర, రామకృష్ణారెడ్డి, పాలడుగు సుబ్బారావు, కాలేజీ ప్రిన్సిపాల్ వీవీ శివారెడ్డి పాల్గొన్నారు.



ఎంఎస్ఆర్ జూనియర్ కాలేజీలో కేకు కట్ చేస్తున్న జెడ్పీటీసీ వేమా శ్రీనివాసరావు





శిద్దా సుధీర్ ముందస్తు జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న శిద్దా సుధీర్

ఒంగోలు: తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యుడు శిద్దా సుధీర్‌కుమార్ ముందస్తు జన్మదిన వేడుకలు ఆదివారం స్థానిక వారి నివాసంలో అట్టహాసంగా జరిగాయి. ముందుగా లక్ష్మీ గ్రానైట్ మేనేజర్ ఉప్పుటూరి కృష్ణ, చందోలు మణికంఠలు ఏర్పాటుచేసిన భారీ కేక్‌ను సతీసమేతంగా శిద్దా సుధీర్ కట్ చేశారు. శిద్దా రాఘవరావు దంపతులు కుమారుడు కేక్ తినిపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి, నగర మేయర్ గంగాడ సుజాత శుభాకాంక్షలు తెలిపారు. జ్యోతి గ్రానైట్ సిబ్బంది గజమాలతో సత్కరించారు. ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు జలదంకి కృష్ణారావు, పలు ఆర్యవైశ్య సంఘాలు, శ్రీసరస్వతి విద్యా సంస్థల చైర్మన్ ఏవీ రమణారెడ్డి, వేటపాలెం వాసవీ కన్యకాపరమేశ్వరి దేవస్థానం కమిటీ సభ్యులు బొమ్మిశెట్టి కిరణ్‌కుమార్, గ్రంధి శ్రీహరి, చలగండ్ల హనుమంతరావు, బొగ్గవరపు సుబ్బారావు, నూకల సురేంద్ర, గుప్తాస్ వీరబాబు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయిలో సత్తా చాటాలి

ఒంగోలు: రాష్ట్ర స్థాయి పోటీల్లో సైతం సత్తాచాటి జిల్లా కీర్తి ప్రతిష్టలు పెంచాలని బహుజన టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పర్రె వెంకట్రావు పిలుపునిచ్చారు. స్థానిక క్విస్ స్కూలులో గత పది రోజుల నుంచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన సాఫ్ట్‌బాల్ జిల్లా జట్టుకు ఆదివారం శిక్షణ ముగింపు కార్యక్రమంలో మాట్లాడారు. సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి బొడ్డు సుబ్బారావు మాట్లాడుతూ సాఫ్ట్‌బాల్ క్రీడాకారులు శిక్షణ కాలంలో నేర్చుకున్న మెళకువలను వినియోగించి విజయాన్ని కై వసం చేసుకోవాలన్నారు. బీటీఏ అధ్యక్షుడు పర్రె వెంకట్రావు క్రీడాదుస్తులను పంపిణీ చేశారు. కోచ్ టి.త్రినాథ్‌బాబు, యం.హరిబాబు, రాతికింద కోటయ్య షేక్ బాజీ, యం.రంగయ్య పాల్గొన్నారు.



18న కడపలో రాష్ట్ర స్థాయి సదస్సు

ఒంగోలు టౌన్: కృష్ణ జలాల పునః పంపిణీపై కేంద్ర ప్రభుత్వ నోటిఫికేషన్‌కు వ్యతిరేకంగా ఈనెల 18న కడపలో నిర్వహించే రాష్ట్ర స్థాయి సదస్సును విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ పిలుపునిచ్చారు. ఆదివారం మల్లయ్యలింగం భవనంలో రాష్ట్ర సదస్సు పోస్టర్లను ఆయన విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ ఈ సదస్సులో ఆంధ్రప్రదేశ్ భవిష్యత్, సీమ ప్రాజెక్టులపై చర్చించనున్నట్లు తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బచావత్ ట్రిబ్యునల్ 811 టీఎంసీలు కేటాయించగా విభజన అనంతరం ఆంధ్ర ప్రదేశ్‌కు 512, తెలంగాణకు 299 టీఎంసీలు కేటాయించిందన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా నీటి వివాదాన్ని సృష్టించడం ద్వారా ఎన్నికల్లో లబ్ధి పొందాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. మోదీ సర్కార్ ఆంధ్ర ప్రదేశ్ మరో అన్యాయం చేయడానికి పూనుకుందని విమర్శించారు. ఈ నేపథ్యంలో కడపలో నిర్వహించే సదస్సులో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. పీవీఆర్ చౌదరి, కొత్తకోట వెంకటేశ్వర్లు, డి.అనంతలక్ష్మి, పర్చూరు నాగేంద్ర, సీహెచ్ లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. జ

ఆటో కార్మికులు ఐక్యంగా ఉండాలి

మదనూరు (కొత్తపట్నం): ఆటో కార్మికులు ఐక్యంగా ఉండి వారి సమస్యలపై పోరాటం చేయాలని రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు అన్నారు. రామలింగస్వామి ఆలయ ఆవరణలో ఆటో కార్మికులతో ఆదివారం సమావేశం అయ్యారు. రీజియన్ కార్యదర్శి పి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

విశ్వకర్మ కౌశల్ యోజనపై అవగాహన

ఒంగోలు సెంట్రల్: చేతి వృత్తుల్లో అర్హులైన వారు పారిశ్రామిక వేత్తలుగా ఎదగటానికి అవసరమైన చేయూత స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇస్తుందని రిటైర్డ్ డిప్యూటీ మేనేజర్ సామంతపూడి సుబ్బారావు అన్నారు. ఒంగోలు కెమెరామెన్ మీడియా అసోషియేషన్ భవనంలో ఆదివారం జిల్లా విశ్వబ్రహ్మణ సంఘం అధ్యక్షుడు చెన్నుపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన ప్రధాన మంత్రి విశ్వకర్మ కౌశల్ యోజన పథకంపై అవగాహన సదస్సు జరిగింది. ఎస్‌బీఐ ఆర్‌బీఓ అసోసియేట్ రాజేష్, వీడియో అండ్ కెమెరామెన్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగేశ్వరరావు, సుబ్బారావు, ఫణిదపు సుధాకర్ పాల్గొన్నారు.

చేతులు శుభ్రంగా ఉంచుకోవాలి

మద్దిపాడు: చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మద్దిపాడు వైఎస్సార్ క్రాంతి పథం, డీఆర్‌డీఏ ఏపీఎం నరేంద్ర కుమార్ అన్నారు. ఆదివారం మద్దిపాడు రజకపాలెంలో గ్లోబల్ హ్యాండ్ వాష్ డే నిర్వహించారు. సీసీలు ప్రేమానందం, శకుంతల, వీఓఏ శ్రీదేవి, వీఓ అధ్యక్షురాలు అన్నం లక్ష్మీదేవి, రేణుక గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా గ్లోబల్ హ్యాండ్ వాష్‌డే

చీమకుర్తి: సంతనూతలపాడులో ఆదివారం వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి, జెడ్పీటీసీ దుంపా రమణమ్మ, సర్పంచ్ దర్శి నాగమణి ఆధ్వర్యంలో గ్లోబల్ హ్యాండ్‌వాష్‌డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఒక్కరూ చేతులను శుభ్రం చేసుకోవాలన్నారు.





పేస్‌లో అమృత కలశ యాత్ర

ఒంగోలు సెంట్రల్: మేరీమాతి మేరా దేశ్ అమృత్ కలశ యాత్రను పేస్ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, విద్యార్థులు ఆదివారం వల్లూరు గ్రామంలో నిర్వహించారు. పేస్ కాలేజీ కళాశాలలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించి మట్టిని, ధాన్యాలను సేకరించారు. అమరవీరుల త్యాగాలను వివరించారు. సేకరించిన మట్టిని జేఎన్‌టీయూ, ఎన్ఎస్ఎస్ ద్వారా అందిస్తామని చెప్పారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్, ప్రిన్సిపాల్ డాక్టర్ జీవీకే మూర్తి, డీన్ స్టూడెంట్ అఫ్ ఎఫైర్స్ వీరాంజనేయులు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మల్లిఖార్జున రావు, ఏఓ ఎం రమణబాబు తదితరులు పాల్గొన్నారు.

దసరా బొమ్మల కొలువులో చిన్నారులు

ఒంగోలు మెట్రో: లాస్య ప్రియ స్కూల్లో విద్యార్థినులు దసరా, బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. అమ్మవారి నవ రూపాలతో పాటు, బతుకమ్మ సమాహారంగా దసరా సంబరం జరపటం విశేషం అని స్కూల్ ప్రిన్సిపాల్ శాలిని, కరెస్పాండెంట్ శ్రీనివాస్ తెలియజేశారు.

రోటరీ సేవలు అభినందనీయం

చీమకుర్తి: రోటరీక్లబ్ ఆధ్వర్యంలో చేపట్టిన నిర్మాణాత్మకమైన సేవాకార్యక్రమాలు అభినందనీయమని రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ బూసిరెడ్డి శంకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం అధికారక పర్యటనలో భాగంగా ఆయనతో పాటు అసిస్టెంట్ గవర్నర్ ఏ.ప్రసాద్ చీమకుర్తి రోటరీ క్లబ్ సభ్యులతో కలిసి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్మించిన సేవా కార్యక్రమాలను పరిశీలించారు. రూ.2.36 కోట్లతో చీమకుర్తిలో మహాప్రస్థానం పేరుతో శ్మశానం అభివృద్ధి, రూ.25 లక్షలతో దత్తత తీసుకున్న గాడిపర్తి వారిపాలెంలో చేసిన అభివృద్ధి, రోటరీ బస్‌షెల్టర్, కూరగాయల మార్కెట్‌లను రోటరీక్లబ్ ఆధ్వర్యంలో నిర్మించిన వాటిని పరిశీలించి నిర్వాహకులను ప్రశంసించారు. అధ్యక్ష కార్యదర్శులు గుండా చినవెంకటేశ్వర్లు, అంబటి వీరారెడ్డి, మాజీ అధ్యక్షులు గొల్లపూడి వెంకట్రావు, యడ్లపల్లి రామబ్రహ్మం, పోకూరి రామకృష్ణారెడ్డి, పోకూరి తిరువెంగళం, మాజీ కార్యదర్శులు పరాంకుశం శ్రీనివాసమూర్తి, ముప్పూరి చలమయ్య, ఎం.తిరుపతిరెడ్డి, తో పాటు రోటరీక్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



